**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్**

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా-2024' అవార్డు లభించింది. స్కై ట్రాక్స్ ఇచ్చే ఈ అవార్డును ఏప్రిల్ 17న జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన ప్యాసింజర్ టర్మినల్ ఎక్స్‌పో-2024లో జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్ సీఈవో ప్రదీప్ ఫణికర్ అందుకున్నారు. విమానాలకు సంబంధించిన సమాచారం అందించడంలో సిబ్బంది చురుగ్గా వ్యవహరించడం, ఇమ్మిగ్రేషన్, సెక్యూరిటీ స్టాఫ్, షాప్స్, ఫుడ్ బేవరేజెస్ అవుట్‌లెట్లలో స్టాఫ్ పనితీరు మెరుగ్గా ఉండటం వల్ల ఈ అవార్డు దక్కింది.

nipuna 05.
Every Wednesday Free Supplement
12 జూన్ 2024
పేజీలు 8

# స్లిమ్ స్పేస్ క్రాఫ్ట్‌ను ప్రయోగించిన సంస్థ?




## అంతరిక్షం

**1. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి?**
ఎ. అంతరిక్ష ఆర్థిక నాయకుల సమావేశం 2023లో న్యూఢిల్లీలో జీ20 సమావేశం సందర్భంగా నిర్వహించారు
బి. ఈ సమావేశం తొలి సమావేశం
సి. దీన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నిర్వహించింది
డి. దీనిలో 20 దేశాలు, 8 పరిశీలక దేశాలు హాజరయ్యాయి
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) బి, సి 4) ఏదీకాదు

**2. కింది వాటిలో సరైన వాక్యమేది?**
ఎ. 2023, జూన్ 1న భారతదేశం 'ఆర్టెమిస్ ఒప్పందాలు'పై సంతకం చేసింది
బి. ఆర్టెమిస్ ఒప్పందాలు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకి చెందినవి
సి. ఆర్టెమిస్ ఒప్పందాలపై సంతకాలు చేసిన దేశాల మధ్య అంతరిక్ష అన్వేషణ సహకారానికి మార్గనిర్దేశం చేయడానికి ఆచరణాత్మక సూత్రాల సమితిని ఏర్పరుస్తాయి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) బి, సి

**3. కింది వాటిలో సరైన వాక్యమేది?**
ఎ. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) అనే సంస్థ ఇస్రో వాణిజ్య సంస్థ
బి. ఎన్ఎస్ఐఎస్, కేంద్ర మత్స్య శాఖ ప్రణాళిక ప్రకారం ఫిషింగ్ నౌకల కమ్యూనికేషన్, పర్యవేక్షణ కోసం 1,00,000 మొబైల్ శాటిలైట్ సర్వీస్ (ఎంఎస్ఎస్) టెర్మినల్లను ఏర్పాటు చేయనుంది
సి. దీని కోసం స్వదేశీ నావిక్ వ్యవస్థను ఉపయోగించనుంది
డి. ఇది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా చేపట్టారు
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఏదీకాదు

**4. దేశంలో అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి 2020, జూన్‌లో ఏర్పాటు చేసిన ఇన్ స్పేస్ (INSPACe)ను విస్తరించండి?**
1) ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రైవేట్ అథారిటీ సెంటర్
2) ఇండియన్ నేషనల్ స్పేస్ అథారిటీ సెంటర్
3) ఇండియన్ నేషనల్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్
4) ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రైవేట్ అండ్ ఆథరైజేషన్ సెంటర్

**5. చంద్రుని అధ్యయనం కోసం స్లిమ్ (SLIM-Smart Lander for Investigation Moon) స్పేస్ క్రాఫ్ట్‌ను ప్రయోగించిన సంస్థ?**
1) నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా)
2) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ)
3) జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (జేఏఎక్స్ఏ)
4) చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (సీఎన్ఎస్ఏ)

**6. 2024, ఫిబ్రవరి 17న విజయవంతంగా ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్14 గురించి సరైన వాక్యం ఏది/ఏవి?**
ఎ. ఈ ప్రయోగానికి సుమారు 24 గంటల కౌంట్ డౌన్ నిర్వహించారు
బి. దీన్ని ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో ఉన్న షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించారు
సి. ఈ రాకెట్ ద్వారా ఇన్‌శాట్-3 డీఎస్ అనే ఉపగ్రహం ప్రయోగించారు
డి. ఇన్‌శాట్-3 డీఎస్ రెండో తరం వాతావరణ ఉపగ్రహం
1) ఎ, బి, సి, డి 2) ఎ, డి
3) ఎ, సి, డి 4) బి, సి

**7. అంతరిక్ష రంగంలో విదేశీ పెట్టుబడులు శాతాలను, వాటి రంగాలతో జతపర్చండి.**
1. ఉపగ్రహ తయారీ, నిర్వహణ, ఉపగ్రహ డేటా ఉత్పత్తులు — ఎ. 100 శాతం
2. ప్రయోగ వాహనాలు, సంబంధిత వ్యవస్థలు/ఉపవ్యవస్థలు, స్పేస్ పోర్టుల నిర్మాణం — బి. 49 శాతం
3. ఉపగ్రహాలు, గ్రౌండ్ సెగ్మెంట్, యూజర్ సెగ్మెంట్ — సి. 74 శాతం
1) 1-ఎ, 2-బి, 3-సి 2) 1-సి, 2-బి, 3-ఎ
3) 1-బి, 2-సి, 3-ఎ 4) 1-ఎ, 2-సి, 3-బి

**8. కింది వాక్యాల్లో సరికానివి గుర్తించండి.**
ఎ. దేశంలో 4 రాష్ట్రాల్లోని 80 గిరిజన గ్రామాలకు కనెక్టివిటీని అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇస్రోతో ఒప్పందం చేసుకుంది
బి. ఈ గ్రామాల్లో ఇస్రో వీ-శాట్ స్టేషన్లను నెలకొల్పనుంది
సి. వీ-శాట్ అనేది 75 సెం.మీ. నుంచి 1.2 మీ. పరిమాణంలో ఉండే డిష్ యాంటెన్నాతో కూడిన వన్-వే ఉపగ్రహ గ్రౌండ్ స్టేషన్
డి. వీ-శాట్ అంటే వెరీ స్మాల్ అపెర్చర్ టెర్మినల్
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**9. కింది వాటిలో సరైన వాక్యమేది?**
ఎ. 2024, మార్చి 22న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పునర్వినియోగ ప్రయోగ వాహనాన్ని విజయవంతంగా పరీక్షించింది
బి. ఈ పునర్వినియోగ ప్రయోగ వాహనానికి పుష్పక్ అని పేరు పెట్టారు
సి. దీన్ని చిత్రదుర్గ సమీపంలోని చల్లకెరెలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించారు
డి. పునర్వినియోగ ప్రయోగ వాహనం పరీక్షించడం ఇదే తొలిసారి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, సి, డి

**10. 2024, మార్చి 28న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి విక్రమ్-1 రాకెట్ రెండో దశను విజయవంతంగా పరీక్షించిన ప్రైవేట్ అంతరిక్ష స్టార్టప్ ఏది?**
1) ధ్రువ స్పేస్ 2) బెల్లాట్రిక్స్
3) టేక్ మీ టు స్పేస్ 4) స్కైరూట్ ఏరోస్పేస్

**నోట్: రెండో దశ ఇంజిన్ పేరు- కలాం 250**

**11. ALP-01 అనేది ....**
1) దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ ప్రయోగ వేదిక
2) దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్
3) దేశంలో మొట్టమొదటి అంతరిక్ష చాట్‌బాట్
4) దేశంలో మొట్టమొదటి అంతరిక్ష రోబో రాకెట్

**12. కింది వాక్యాల్లో సరైనవి?**
ఎ. 2023, ఆగస్టు 26న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చంద్రయాన్-3 మిషన్ ల్యాండింగ్ సైట్‌కు 'శివశక్తి'గా పేరు పెట్టారు
బి. 2024, మార్చి 18న అంతర్జాతీయ ఆస్ట్రానామికల్ యూనియన్ (ఐఏయూ) 'శివశక్తి' పేరును అధికారికంగా గుర్తించింది
సి. ఐఏయూ ని 1919లో ఏర్పరిచారు
1) ఎ, బి, సి 2) ఎ, సి
3) బి, సి 4) ఏదీకాదు

**13. కింది వాక్యాల్లో సరికానిదేది?**
ఎ. చంద్రయాన్-1 మూన్ ఇంపాక్ట్ ప్రాంతానికి జవహర్ స్థల్ లేదా జవహర్ పాయింట్ అని పేరు పెట్టారు
బి. చంద్రయాన్-2 విఫలమైన చోటుకు తిరంగా అని పేరు పెట్టారు
సి. చంద్రయాన్-3 దక్షిణ ధ్రువంపై దిగిన విక్రమ్ ల్యాండర్ సైట్‌కు శివశక్తి అని పేరు పెట్టారు
డి. ఆగస్టు 26న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారు
1) ఎ, డి 2) బి 3) బి, సి 4) డి

**14. 2005లో అమెరికాలోని కిట్ పీక్ నేషనల్ అబ్జర్వేటరీలో కనుగొన్న ఒక ఆస్టరాయిడ్ (గ్రహశకలం) '2005ఈఎక్స్296'కి భారత శాస్త్రవేత్త జయంత్ మూర్తి పేరుతో '215884 జయంత్ మూర్తి'గా ఇటీవల పేరు పెట్టారు. అయితే ఈ గ్రహశకలం ఏయే గ్రహాల మధ్య ఉంది?**
1) బుధుడు, శుక్రుడు 2) అంగారకుడు, బృహస్పతి
3) శుక్రుడు, భూమి 4) భూమి, అంగారకుడు

**15. 2024, మార్చి 21న జర్మనీలోని మాక్స్‌ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రానమీ ప్రకటన ప్రకారం 'గియా అంతరిక్ష టెలిస్కోప్' ద్వారా 12 బిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడిన రెండు నక్షత్ర ప్రవాహాలు కనుగొన్నారు. అయితే ఈ టెలిస్కోప్ కింది వాటిలో ఏ సంస్థకు చెందినది?**
1) నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్, అమెరికా
2) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఫ్రాన్స్
3) జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ, జపాన్
4) భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇండియా

**16. కింది వాటిలో సరైన వాక్యం ఏది?**
ఎ. భారతదేశ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర పేరు గగన్‌యాన్
బి. గగన్‌యాన్‌లో అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములకు సహకరించేందుకు సఖి (SAKHI) మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేశారు
సి. సఖి మొబైల్ యాప్‌ను విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం అభివృద్ధి చేసింది
డి. సఖి అంటే స్పేస్-బోర్న్ అసిస్టెంట్ అండ్ నాలెడ్జ్ హబ్ ఫర్ క్ర్యూ ఇంటరాక్షన్
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) బి, డి

**17. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రస్తుత ఛైర్మన్ ఎస్ సోమనాథ్ ప్రకటన ప్రకారం 'చంద్రయాన్-4' ఎప్పుడు చేపట్టనున్నారు?**
1) 2026 2) 2027 3) 2028 4) 2030

**18. 2024, మార్చి 27న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో కలాం-250 రాకెట్ $S_2$ మోటార్ పరీక్షను విజయవంతంగా నిర్వహించిన భారతీయ అంతరిక్ష స్టార్టప్ ఏది?**
1) ధ్రువ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్
2) అగ్నికుల్ కాస్మోస్, చెన్నై
3) టేక్ మీ టు స్పేస్, హైదరాబాద్
4) స్కైరూట్ ఏరోస్పేస్, హైదరాబాద్

**19. కింది వాటిలో సరైన వాక్యమేది?**
ఎ. రాకెట్ ఇంజిన్ల కోసం ఇస్రో తేలికపాటి కార్బన్-కార్బన్ నాజిల్‌ను అభివృద్ధి చేసింది
బి. ఈ కార్బన్-కార్బన్ నాజిల్‌ను విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం తయారు చేసింది
సి. 2024, మార్చి 19న దీన్ని 60 సెకన్ల హాట్‌టెస్ట్‌ను శ్రీహరికోటలో విజయవంతంగా నిర్వహించారు
డి. ఈ కార్బన్-కార్బన్ నాజిల్‌ను జీఎస్ఎల్వీ రాకెట్లలో ఉపయోగించనున్నారు
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి

**20. కింది వాటిలో సరికాని వాక్యం గుర్తించండి.**
1) ఉపగ్రహ సాంకేతిక దినోత్సవాన్ని ఏప్రిల్ 19న నిర్వహిస్తారు
2) 2024లో ఉపగ్రహ సాంకేతిక దినోత్సవాన్ని బెంగళూరులో నిర్వహించగా ఆర్యభట్ట ఉపన్యాసాన్ని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇచ్చారు
3) ఉపగ్రహ సాంకేతిక దినోత్సవాన్ని 2000 నుంచి పాటిస్తున్నారు
4) 1975, ఏప్రిల్ 19న భారత మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టను విజయవంతంగా ప్రయోగించడం వల్ల ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు

**21. ది స్పేస్ సైన్స్ రోడ్‌మ్యాప్ ఫార్ములేషన్ (ఎస్ఎస్ఆర్ఎఫ్) సమావేశం 2024, ఏప్రిల్ 22-23 తేదీల్లో జరిగింది. దీని గురించి సరైన వాక్యం ఏది?**
ఎ. ఈ సమావేశం తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రంలో నిర్వహించారు
బి. ఈ సమావేశాన్ని యూఆర్ రావు అంతరిక్ష కేంద్రం, స్పేస్ సైన్స్ ప్రోగ్రాం సంయుక్తంగా నిర్వహించాయి
సి. ఈ సమావేశంలో ఆరు విభిన్న అంతరిక్ష విజ్ఞాన అంశాలు చర్చించారు
డి. ఈ సమావేశంలో 200కు పైగా సైంటిస్టులు పాల్గొన్నారు
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి

**22. 2024, ఫిబ్రవరి 27న ప్రధాని మోదీ తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం సందర్శించారు. అయితే మోదీ కింది వాటిలో ప్రారంభించిన కార్యక్రమం ఏది?**
ఎ. విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రంలో ట్రైసోనిక్ విండ్ టన్నెల్ ప్రారంభం
బి. మహేంద్రగిరిలో ఉన్న ఇస్రో ప్రొపల్షన్ అధ్యయన కాంప్లెక్స్‌లో సెమీ క్రయోజెనిక్ ఇంటిగ్రేటెడ్ ఇంజిన్, స్టేజ్ టెస్ట్ ఫెసిలిటీ ప్రారంభం
సి. శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పీఎస్ఎల్వీ రాకెట్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ ప్రారంభం
1) ఎ, బి, సి 2) ఎ, బి 3) ఎ 4) బి, సి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4, | 2-1, | 3-2, | 4-3, | 5-3, |
| 6-4, | 7-2, | 8-1, | 9-3, | 10-4, |
| 11-1, | 12-3, | 13-4, | 14-2, | 15-2, |
| 16-1, | 17-3, | 18-4, | 19-4, | 20-2, |
| 21-3, | 22-1 | | | |

**తాన్న రవి**
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187

